# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## స్థానిక ఎన్నికల్లో

# సత్తా చాటాలి

**బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల**

**భూత్పూర్, అక్టోబర్4, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆల భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లోని తన స్వగృహంలో దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతీ గ్రామం, పట్టణాలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ, జెడ్పీటీసీలే గెలిచేందుకు కృషిచేయాలని, అలాగే తమ పార్టీ బలపరిచిన సర్పంచులే గ్రామాలలో సత్తా చాటాలని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420హామీలేవి అమలు చేయలేదని, ఆరుగ్యారంటీలు పూర్తిగా నెరవేర్చలేకపోయిందని, కాంగ్రెస్ వైఫల్యాలను స్థానిక ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఓటర్లయిన ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కదిరే అశోక్‌రెడ్డి, మనెమోని సత్యనారాయణ, సత్తూర్, చంద్రశేఖర్‌గౌడ్, తూము శ్రీనివాస్ రెడ్డి, పొన్నకల్ మహిమూద్, టి మురళిధర్‌గౌడ్, మందడి సరోజ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## కృష్ణ బ్రిడ్జి సమీపంలో

# శాశ్వత చెక్‌పోస్ట్ ఏర్పాటు

**కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్**




కృష్ణ ఎస్సై నవీద్

**కృష్ణ, అక్టోబరు 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దు గల మండల పరిధిలోని కృష్ణ బ్రిడ్జ్ వద్ద 24/7 నిరంతర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ ఎస్ఎం నవీద్ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట జిల్లాలోకి అనధికార రవాణా, మద్యం, గంజాయి ఇతర చట్ట విరుద్ధంగా జిల్లాలోకి రాకుండా నివారించడానికి మరియు దొంగతనాల నివారణకు చెక్ పోస్ట్ కీలకంగా మారనుందని తెలిపారు. ప్రతిరోజు నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎల్లవేళలా చెక్పోస్ట్ వద్ద సిసి కెమెరాలు విద్యుత్ దీపాలు, 24 గంటల షిఫ్ట్‌ల వారిగా పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

---




జాతీయ రహదారిపై కారు.బస్సు ఢీకొన్న దృశ్యం

## బస్సును ఢీ కొట్టిన కారు

# తప్పిన ప్రమాదం

**ఇటిక్యాల అక్టోబర్ 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జింకలపల్లి స్టేజి సమీపం 44వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం కర్నూలు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను అదే దారిలో వెళ్తున్న కారు వెనక నుండి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు తగలకపోవడంతో ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో బస్సు కారును కొంత దూరం ఈడ్చుకెల్లగా బస్సు డ్రైవర్ అప్రమత్తమై బస్సు ఆపడం వల్ల అప్పటికే కారు బెలూన్ ఓపెన్ అవడంతో కారులో ఉన్న వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం కాలేదు. కారులో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీశారు. కారుకు డ్రైవర్ ముందు భాగం ముందు దెబ్బతింది. ప్రమాదం ఘటన సమాచ్నార పోలీసుల దృష్టికి పోవడంతో అక్కడికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

---



రైస్ మిల్లర్ సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్ నాయక్

## సిఎంఆర్ డెలివరీ

# వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం**

**రైస్ మిల్లర్‌లతో సమావేశం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 4 ప్రభాతవార్త:** సిఎంఆర్ డెలివరీ పెండింగ్ ఉంచొద్దని వేగవంతంగా ప్రక్రియ ముగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. శనివారం తన ఛాంబర్‌లో రైస్ మిల్లర్స్ తో సమావేశం నిర్వహించారు. సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ మీటింగ్ లో డిసిఎస్ఓ , ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లు పాల్గొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లు, అన్ని రైస్ మిల్స్ తిరిగి సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని ఆదేశించారు.

## ప్రజావాణి కార్యక్రమం

# తాత్కాలికంగా రద్దు

**నారాయణ పేట, అక్టోబరు 4 ప్రభాతవార్త :** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. జడ్పిటిసి, ఎంపీటిసి, ఇతర స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని ఆమె స్పష్టం చేశారు. జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.



జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

# శ్రీశైలం 8గేట్లు ఎత్తివేత

**రెండున్నర లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో , జూరాలకు కొనసాగుతున్న వరద ఉధృతి**



నీటిని విడుదల దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 4 ప్రభాతవార్త:** కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రవాహం పోటెత్తుతున్నది. దీంతో కర్ణాటకలోని నారాయణపూర్ ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తివేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతున్నది. 200 టిఎంసిలకు చేరిన శ్రీశైలం డ్యాం..శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ప్రాజెక్టు సామర్థం 215.8070 టీఎంసీలకు గాను ప్రస్తుతం జలాశయంలో 210 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. 885 అడుగులకు గాను 884.20 అడుగులకు జలాశయం చేరుకున్నది. శ్రీశైలం ప్రాజెక్టు కు జూరాల పవర్ హౌస్ నుంచి 30,422 క్యూసెక్కులు,స్పిల్ వే ద్వారా లక్ష 79,234 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 17916 క్యూసెక్కులు హంద్రీనీవా నుంచి 250 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుకుంటున్నాయి. శ్రీశైలం జలాషానికి రెండు లక్ష 95,650 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదు కాగా, పవర్ హౌస్ కు 65976 క్యూసెక్కులు, 8 గేట్లు 10 అడుగుల ఎత్తుకు ఎత్తి 2,21,664 సెక్కులు దిగువన సాగర్కు విడుదల చేస్తున్నారు. జూరాలకు 2 లక్షల 32వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లోజూరాల జలాశయానికి రెండు లక్షల 32000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదయింది. దీంతో జూరాల 11 గేట్లు ఎత్తి 1,79,234 క్యుసెక్యుల నీరు దిగివన శ్రీశైలానికి విడుదల చేశారు. ప్రాజెక్టు సామర్థం 8.690 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4. 983 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కల్వకు 130 క్యూసెక్కులు కుడికాలువకు 390 క్యూసెక్కులు, బీమా లిఫ్టు 2 ప్రాజెక్టు 750 క్యూసెక్కుల నీరును విడుదల చేయగా, జూరాల డ్యాం నుంచి మొత్తంగా 2,11,144 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

## అంగరంగ వైభవంగా శోభయాత్ర




## చిన్నయ్య చెరువు పరిశీలన ..




---

## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# ప్రీసైడింగ్ ఆఫీసర్లది కీలక పాత్ర

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పిఒ, ఏపీఓలకు అక్టోబర్ 6న నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమం పై ఎంపీడీఓలు, తహసీల్దార్లతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహణలో కీలక పాత్ర వహించే ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. సరైన శిక్షణ గదులు, మైక్ సిస్టమ్, పవర్ పాయింట్ ద్వారా అవగానం కల్పించేందుకు ఏర్పాట్లు తదితర అన్ని రకాల ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం పీఓ లకు సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. పీఓలకు ఈ ట్రైనింగ్ కార్యక్రమం చాలా కీలకమని, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నిబంధనలు అవగాహన చేసుకుని సన్నద్ధత కావాల్సి ఉంటుందన్నారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ నిర్వహణకు సంబంధించిన అన్ని విషయాలు, పిఒల బాధ్యతలు తెలుసుకున్నప్పుడే పీఓ లు సక్రమంగా పోలింగ్ కేంద్రం లో పోలింగ్ నిర్వహించగలరని, కాబట్టి శిక్షణను సీరియస్ గా, శ్రద్ధ గా నిర్వహించాలన్నారు. పీఓలకు శిక్షణ సమయంలో వారి విధులకు సంబంధించిన హ్యాండ్ బుక్ అందజేయాలనీ, నిబంధనలతో పాటు బ్యాలెట్ బాక్స్ నిర్వహణ హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇవ్వాలనీ సూచించారు. శిక్షణ కు వచ్చే పీఓ లకు పోస్టల్ బాలట్ ఫారం 14 కూడా అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏం జరిగిన పీఓలదే బాధ్యత అని, జాగ్రత్త గా వ్యవహారించాలని వారికి తెలియజేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డివో సుబ్రహ్మణ్యం, డీపీఓ రఘునాథ్, డప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, డిఈఓ అబ్దుల్ఇ ఘని, ఏఓ భాను, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంలో పట్టు కోసం పార్టీల వ్యూహాలు

# సమర్థుల వేటలో ఆయా పార్టీలు

**రిజర్వేషన్లు మార్పుతో అంచనాలు తారుమారు**



**చిన్నచింతకుంట, అక్టోబరు 4 ప్రభాతవార్త :** స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం రిజర్వేషన్ల ఖరారు చేసి ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేసి నోటిఫికేషన్ జారీ చేసింది. మండలంలో ఆయా పార్టీల నేతలు ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసే సమర్థులను వెతికే పనిలో పడ్డారు. ఎంపీపీ, జడ్పిటిసి ఎస్సీలకు రిజర్వుడు కావడంతో అన్ని పార్టీల రాజకీయ నేతల అంచనాలు తారుమారు కావడంతో కంగు తిన్నారు. ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సమర్థులను నిలిపేయత్నంలో రాజకీయ పార్టీలు ఆయా గ్రామాలలో తమ కార్యకర్తలతో సమాలోచనలు చేస్తున్నారు. సిసి కుంట 1 (జనరల్), సీసీ కుంట2 (బీసీ జనరల్) బండర్ పల్లి (జనరల్) లాల్ కోట (జనరల్ మహిళ) పర్దిపూర్ (బీసీ మహిళ) నెల్లికొండి (బీసీ జనరల్) దమగ్నాపూర్ (ఎస్సీ జనరల్) ఉంద్యాల (బీసీ మహిళ) మద్దూర్ (జనరల్ మహిళ) అమ్మాపూర్ (బీసీ జనరల్) కురుమూర్తి (ఎస్సీ మహిళ)లకు రిజర్వేషన్‌లు ఖరారు కావడంతో ఆయా స్థానాలలో సమర్థులను ఎంపిక చేసేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తమ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి గెలుపు గుర్రాలను ఎంపిక చేసేందుకు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. ఈసారి స్థానికంలో పట్టు సాధించేలా అధికార పార్టీ నేతలు ముందు నుంచే సమన్వయ కమిటీల పేరిట ప్రతి గ్రామంలో పర్యటించి కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. స్థానిక సమరంలో సర్పంచులు, ఎంపిటిసి లను గెలుచుకుని ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని ముందు నుంచే ప్రత్యేక వ్యూహాలకు పదును పెడుతున్నారు. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారి బలహీనతలను అంచనా వేస్తూ తమ అభ్యర్థుల ఎంపికను ప్రకటించేలా గోప్యత పాటిస్తున్నారు. ఈసారి ఎంపీపీ, జడ్పిటిసి బీసీలకు రిజర్వుడ్ అవుతావని భావించిన నేతలు అలా కాకుండా ఎస్సీలకు రిజర్వ్ కావడంతో ఒక్కసారిగా నేతల అంచనాలు తలకిందులయ్యాయి. తాము పోటీ చేస్తాం అనుకున్న స్థానాలలో ఇతరులకు రిజర్వు కావడంతో చేసేది లేక నిశ్శబ్దం పాటిస్తున్నారు. గ్రామస్థాయి ఎన్నికలు ఈసారి రసవత్తరంగా సాగుతాయని గ్రామంలో రచ్చబండల వద్ద ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతో పాటు ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలు ఎవరిని వరిస్తాయో వేచి చూద్దాం.




సమావేశంలో మాట్లాడుతున్న ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల

# ఛలో హైదరాబాద్

**మహబూబ్‌నగర్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల హైయ్యర్ పెన్షన్ సమస్యల పరిష్కారానికి సోమవారం హైదరాబాద్ బర్కత్ పూర పీఎఫ్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమం చేపట్టేందుకు ఛలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టినట్లు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు, ఉపాధ్యక్షులు జిబి పాల్, భగవంతు లు తెలిపారు. శనివారం స్థానిక ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. పీఎఫ్ కార్యాలయం నుండి వచ్చిన డిమాండ్ లేఖల పై అనేక మంది విశ్రాంత ఉద్యోగులు గత సంవత్సరం క్రితం నుండి హైయ్యర్ పెన్షన్ మంజూరుకై లక్షలాది రూపాయలను డిడిలు రూపంలో చెల్లించినా ఇంతవరకు పెన్షన్ మంజూరు చేయలేదని, అనేక మంది విశ్రాంత ఉద్యోగులకు ఇంతవరకు డిమాండ్ లేఖలను కూడా పంపలేదని, ఇంకొందరికి హైయ్యర్ పెన్షన్ ఎరియర్స్ చెల్లించలేదని వారు ఆక్షేపించారు. పెన్షనర్ల సమస్యల పట్ల కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయ అధికారులు పూర్తి నిరక్ష య ధోరణి ప్రదర్శిస్తున్నారని, వెంటనే తమ సమస్యలను పరిష్కరించని యెడల ఆందోళనా కార్యక్రమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్.నారాయణ, నాగాంజనేయులు, అంజన్న, బొక్కా నర్సింహులు, బిహెచ్ కుమార్, సలీం, రియాజోద్దీన్, డేవిడ్, లలితమ్మ, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రియాంక మృతికి పరోక్షంగా కారణమైన

# కానిస్టేబుల్‌ను డిస్మిస్ చేయాలి

**కుటుంబ సభ్యులపై ఎస్‌సి,**

**ఎస్‌టీ చట్టంతో హత్యకేసు నమోదు చెయ్యాలి**

**కోర్ట్ ఇచ్చిన బెయిల్ వెంటనే రద్దు చెయ్యాలి**

**పోలీస్ వారు నిస్పక్ష పాతంగా విచారణ చేపట్టాలి**

**ఐజ రాజుమాదిగ ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు**

**ఎమ్. ఎస్. పి.జిల్లా కన్వీనర్ డిమాండ్**

**అలంపూర్ అక్టోబర్ 4, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రయాంక మృతి దురదృష్టకరం అని జిల్లా ఎమ్ఆర్‌పిఎస్ మాజీ అధ్యక్షులు రాజు మాదిగ అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ, ప్రేమ పేరుతో తమ జీవితాన్ని నాశనం చేసి, కుల వివక్షతో పెళ్ళికి నిరాకరించి గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన రఘుగౌడ్ అనే కానిస్టేబుల్ నుండి, న్యాయం కోసం గత కొన్ని నెలలుగా పోరాటం చేసి, తానే నా భర్తగా భావించి ఆయనతోనే నాజీవితం అంటూచిన్నోని పల్లి గ్రామంలోనే నివాసం ఉంటూ, ఆకస్మాత్‌గా ఆత్మహత్యకు పునుకోవడం, నేడు చనిపోవడం చూస్తే, దీని వెనక ఏదో కుట్ర దాగి ఉందనే అనుమానాలు కలిగిస్తుంది అని అన్నారు. గద్వాల జిల్లాలో సంపన్నులు, అగ్రవర్ణ నాయకుల రాజకీయ చదరంగంలో ఒక దళిత సామాజిక వర్గం (మాదిగ ) చెందిన అమ్మాయి ప్రేమ పోరాటం ఓడిపోయి అలసి పోయి, నేడు ప్రాణం విడిచిన ప్రియాంక పోరాటం విఫలమయ్యింది అని తెలిపారు. ఈమె మరణం మన జిల్లాకు ఒక చరగని మచ్చగా మిగిలిపోతుందన్నారు. ఈమే మరణం మన జిల్లాకు శాపంగా మారకుండా చట్టం తన పని ని నిస్పక్ష పాతంగా బాధితురాలి మృతికి ప్రత్యేక్షంగాను పరోక్షంగా కారణం అయినా వారిని కఠినంగా శిక్షించాలని, పోలీస్ శాఖను డిమాండు చేసారు.

---



కరాటే గురించి మాట్లాడుతున్న ఎంఈఓ బషిర్ అహ్మద్

# ఆత్మ రక్షణకు కరాటే ఆయుధం

**ఎంఈఓ బషిర్ అహ్మద్,న్యూ మాస్టర్ మైండ్ కాలేజ్ డైరెక్టర్ రమాదేవి**

**లింగాల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** ఆడపిల్లల ఆత్మరక్షణకై కరాటే ఓ ఆయుధం లాంటిదని, ఆడపిల్లలే కాకుండా ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణకై కరాటే నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎంఈఓ బషీర్ అహ్మద్, న్యూ మాస్టర్ మైండ్ జూనియర్ కాలేజ్ అచ్చంపేట డైరెక్టర్ సనాతన రమాదేవి అన్నారు. మండల కేంద్రమైన లింగాలలో బ్లాక్ బెల్ట్ మాస్టారు ముఖేష్ నిర్వహిస్తున్న ముఖేష్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ గుర్తింపు పొందిన నిహెన్ షోడోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ అకాడమీచే శనివారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ఎల్లో, ఆరెంజ్, గ్రీన్ కరాటే బెల్టుల, సర్టిఫికెట్స్ అందజేశారు. న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజ్ అచ్చంపేట బ్రాంచ్ డైరెక్టర్ సనాతన రమాదేవి సహకారంతో బ్లాక్ బెల్ట్ డాన్6 గ్రాండ్ మాస్టర్, చీఫ్ ఇన్ స్ట్రక్టర్, సీనియర్ ఎగ్జామినర్, ఫౌండర్ ఏఆర్ స్పోర్ట్స్ మాస్టర్ అకాడమీ రవి పర్యవేక్షణలో విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు అబ్బురపరిచాయి. కరాటే నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సు –మిగతా2లో..

## శ్రీశైల దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడిగా కట్ట సుధాకర్ రెడ్డి



**ఉప్పునుంతల, అక్టోబరు 4 ప్రభాతవార్త :** జ్యోతిర్లింగాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశైల దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితునిగా బిజెపి రాష్ట్ర నాయకులు, మండల కేంద్రానికి చెందిన కట్ట సుధాకర్ రెడ్డి నీ నియమింరు. నంద్యాల జిల్లా శ్రీశైలం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడిగా తమ గ్రామానికి మొట్టమొదటిసారి రావడంతో గ్రామస్తులు ప్రత్యేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.అదే విధంగా కట్ట సుధాకర్ రెడ్డి నియామకాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని, భక్తుల సౌకర్యాల కోసం సదుపాయాల విస్తరణలో భాగస్వామ్యం అవుతారని నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు పూలమాలలతో సుధాకర్ రెడ్డి ని సన్మానించి అభినందనలు తెలిపారు.

## పెనిమెళ్ళలో ఘనంగా సద్దుల బతుకమ్మ

**ఉప్పునుంతల, అక్టోబరు 4 ప్రభాతవార్త :** మండలంలోని పెనిమెళ్ళ గ్రామంలో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బొబ్బెమ్మలను పేర్చి అనంతరం గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలు వేస్తూ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం గ్రామస్తులు, మహిళలు భారీగా ర్యాలీగా వెళ్లి గ్రామ సమీపంలో ఉన్న నల్లగొండ జిల్లా డిండి ప్రాజెక్టు లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే సతీమణి, సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డా. చిక్కుడు అనూరాధ,మాజీ ఎంపీపీ అరుణా నర్సింహారెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు జక్క చంద్రశేఖర్ రెడ్డి, మేడసాని విజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లి సత్యనారాయణ యాదవ్, జంగి రెడ్డి, పచ్చిపాల సాయిలు, గాళ తిరుపతయ్య, మాజీ సర్పంచ్ కట్ట వెంకటయ్య, సూరం ప్రశాంత్ రెడ్డి(బిట్టు) గ్రామంలోని మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పెనిమిళ్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**వెల్దండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి ఎదురుకోళ్ళు, శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మలను పేర్చి స్థానిక దిద్దకుంట చెరువు వద్దకు చేరుకొని పురోహితులు భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో గౌరీ పూజలు నిర్వహించి బతుకమ్మలను చెరువులో వదిలారు. సద్దుల బతుకమ్మతో దసరా వేడుకలు ముగిశాయి.



గౌరీ వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

## తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విజయ్ గౌడ్

**కృష్ణ, అక్టోబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విజయ గౌడ ఎన్నిక కావడంతో ఆ సంఘాల నాయకులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లు గీత సంఘాల సమావేశం అధ్యక్షులు ఉత్తర్వుల మేరకు కృష్ణ మండల గుడెబల్లూర్ గ్రామానికి చెందిన విజయ్ గౌడ్ ను నియమించడంతో గ్రామస్తులు, ఆ సంఘాల నాయకులు ఆయనను శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సిద్రం రెడ్డి మాలిపాటిల్, డా. సంగమేశ్వర్, నారాయణ మహదేవ్, రాజు, బాలప్ప, తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



విజయ్ గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మారుమూల తండావాసికి ఎంబీబీఎస్ సీటు

**ధన్వాడ, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామం మడుగుల మల్లయ్య తాండకు చెందిన విద్యార్థి విక్రమ్ నాయక్ ఎంబిబిఎస్ సీట్ సాధించారు. విక్రమ్ నాయక్ తల్లిదండ్రులు తన కుమారుడు ఎంబిబిఎస్ సీటు సాధించడంతో చాలా ఆనందంగా ఉందని తెలియపరిచారు. అలాగే తాండవాసులు, స్నేహితులు, ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



విక్రమ్ నాయక్

## ధన్వాడ మండలం బిజెపి నుంచి జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న పాండు నాయక్

**ధన్వాడ, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలో గిరిజనులు 38 శాతం వరకు ఉన్నారు. దాదాపు 6వేల పై చిలుకు ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో ఆ ఏడు మంది సర్పంచ్లు ఇద్దరూ ఎంపీటీసీలు ఒక ఎంపీపీ జెడ్పిటిసి గా కొనసాగారు. అందుకు గిరిజనులందరూ ఏకమై ఏ పార్టీ టికెట్ ఇస్తారు అని ఆశిస్తూ ఒక్క జడ్పిటిసి స్థానం అయినా జనరల్ స్థానంలో గిరిజనులు దక్కించుకునాలి అని ఆశిస్తున్నారు.

## ఊట్కూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికల పీఓలకు శిక్షణ

**ఊట్కూర్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలంలో జరగబోయే సెకండ్ ఆర్డినరీ సర్పంచ్ ఎన్నిక-2025 కు సంబంధించిన పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 6వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్, ఊట్కూర్‌లో నిర్వహించనున్నారు.ఎంపీడీవో ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం. శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనాలి" అన్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే ఆయుధం

మొదటి పేజీ తరువాయి భాగం..

నుండి చదువుతో పాటు కరాటే నేర్చుకోవడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ముఖ్యంగా బాలికలు తమను తాము కాపాడుకునేందుకు కరాటే ఎంతో దోహదపడుతుందని అన్నారు. కరాటే ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని, మనిషి చురుకుదనంతో ఉంటారని అన్నారు.విద్యార్థి నైపుణ్యాలు, జ్ఞానాన్ని వారి జీవన విధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని అన్నారు. ఎంతో ఓపికతో నేర్పరితనంతో కరాటే శిక్షణ ఇస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి రాణించే విధంగా తర్ఫీదు ఇస్తూ రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లడం అభినందనీయమని అన్నారు. ఎంతోమంది విద్యార్థుల జీవితాలలో ఆత్మరక్షణ విద్యగా కరాటే శిక్షణ ఇస్తున్న ముఖేష్ ను ప్రశంసించారు. సహకారం అందించిన న్యూ మాస్టర్ మైండ్ జూనియర్ కాలేజీ అచ్చంపేట బ్రాంచ్ డైరెక్టర్ సనాతన రమాదేవి, సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా శిక్షణ ఇచ్చిన బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణికి బ్రేక్

**గద్వాల టౌన్ అక్టోబర్ 4, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్ని కల నేపథ్యంలో జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ సాధా రణ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి శోభా యాత్ర

- మహిళలచే దాండియా,

మహారాష్ట్ర బృందంచే డోల్ వాయిద్యం

- బాణసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు



**కల్వకుర్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత పది రోజులుగా దేవి శర న్నవరాత్రి ఉత్స వాలు వైభవంగా నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్స వ కమిటీ అధ్యక్షులు గందె రవి, ఉత్స వ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం చివరి రో జు అంగరంగ వైభవంగా అమ్మవారి శోభా యాత్ర ఊరేగింపు మేళ తాలతో, మహిళల దాండియా కోలటాలతో, యువకుల ఆటపాటల తో, బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుంభం, ఖడ్గలు, అనంతరం అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను వేలం పాట నిర్వహించి రూ.82,116 ఇప్పవహడ్ బాలస్వామి దక్కించుకున్నారు. అనంతరం దేవాలయ చైర్మన్, ఉత్స వ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అమ్మ వారిని 10 రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి అమ్మవారిని చీరలను వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఆర్యవైశ్య లు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటి పడి చీరలను దక్కించుకున్నారు. ప్రధాన కూడళ్ల ద్వారా శోభా యాత్ర ఊరేగింపు నిర్వహించారు. నరసింహస్వామి, హిరణ్య కశ్యపుడు పాత్రలు అందరినీ ఆకట్టుకు న్నాయి. సాయంత్రం ఎల్లికల్ రోడ్డులోని శ్రీనివాస్ రికార్డు గ్రేటర్ ఇండస్ట్రీలో అమ్మవారి అవబృత స్నానంతో దేవి శరన్నవరాత్రి ఉత్స వాలు ముగిశాయి. దాతలను శాలువాలతో సన్మానించి మెమోంటోల ను సత్కరించారు. కార్యక్రమంలో ఉత్స వ కమిటీ ప్రధాన కార్యద ర్శులు గుండ్ల రేవంత్, డి.నితిన్, కోశాధికారిలు పోల గిరిబాబు, సంబు తరుణ్, ఉత్స వ కమిటీ సలహాదారులు వాస శేఖర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి శోభయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

## జిల్లా పోలీస్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పీ డా వినీత్

**నారాయణ పేట, అక్టోబరు 4 ప్రభాతవార్త :** శనివారం రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ కార్యాలయం డిపిఓ లోని వివిధ విభాగాలను ఎస్బీ డిసిఆర్బీ ఐటీ కోర్ ఎమ్.టి ఆర్ఐ స్టోర్ తదితర కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో జరుగుతున్న పనితీరును సిబ్బంది బాధ్యతలను రికార్డుల నిర్వహణ విధానాలను సమీక్షించారు. ప్రతి కార్యాలయంలో 5యస్ విధానం ప్రకారం రికార్డుల క్రమపద్ధతిని అమలు చేయాలని ఆయన సూచించారు. తరువాత ఎస్పీ హెడ్‌క్వార్టర్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కి వెళ్లి సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు సీసీ కెమెరాలు నిరంతరం సక్రమంగా పనిచేసేలా మానిటరింగ్ చేయాలని అలాగే జిల్లాలోని అన్ని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్‌లో వీక్షణకు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజాసేవలో క్రమశిక్షణ పారదర్శకత సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం నెలకొల్పే విధంగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. అలాగే నేరాల నియంత్రణ ప్రజా భద్రత సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ భవిష్యత్తులో జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండిరియాజ్ హూల్ హక్ ఆర్ఐ నరసింహ ఎస్ఐలు నరేష్ సునీత పురుషోత్తం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

## చిన్నయ్య చెరువును పరిశీలించిన నీటిపారుల శాఖ సిబ్బంది

**ఖిల్లాగణపురం,అక్టోబర్4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్కిమియానపల్లి గ్రామ పరిధిలో ఉన్న చిన్నయ్య చెరువు ను శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ సిబ్బంది కృష్ణారెడ్డి, కృష్ణారావు వర్క్ ఇన్స్పెక్టర్లు పరిశీలించారు. ఓ రైతు తన స్వార్థం కోసం తూమును దంసం చేసిచెరువులో ఉన్న నీటిని వృధాగా వాగులోకి వదిలేసిన దృశ్యాన్ని పరిశీలించారు. జిల్లా ఉన్నతాధికారులకు ఇక్కడ జరిగిన విషయాన్ని వివరిస్తామని తూము మరమ్మత్తు జరిగే వరకు నీటిని కాపాడుకోవాలని మత్స్యకారులకు సూచించారు.



చిన్నయ్య చెరువు పరిశీలిస్తున్న నీటిపారుదల సిబ్బంది

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

### బీజేపీ క్రిష్ణ మండల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్

**కృష్ణ, అక్టోబరు 4 ప్రభాతవార్త:** బీజేపీ మాగనూర్, క్రిష్ణ ఉమ్మడి మండల శాఖ ఆధ్వర్యంలో క్రిష్ణ మండల కేంద్రం శంకర మఠంలో ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు అమర్ దీక్షిత్, స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రతి స్థానాల్లో అభ్యర్థులు పోటీ చేయాలనీ గ్రామాలల్లో నిబద్ధతగా, సిద్ధాంత పరంగా పార్టీలో పని చేసే వారిని గెలిపించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలాగే రా ష్ట జిల్లా నాయకులు ఉట్కూర్ భాస్కర్ బలరాం రెడ్డి, కర్నె స్వామి గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీ లకు నిధులు ఇస్తున్నందున దేశ హితం కోసం పని చేస్తున్న బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. కావున ప్రతి ఎంపీటీసీ పరిది లో ఉన్న నాయకులు కార్యకర్తలు ప్రతేక సమావేశాలు నిర్వహించకుని అభ్యర్థుల పేర్లను మండల శాఖకు ఇవ్వాలని వారు కోరారు.మండల శాఖ కు ఇవ్వాలని సూచించారు. నాయకులు కార్యకర్తలు విబేదాలు వీడి సమన్వయంతో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కలిసి కట్టుగా పని చేయాలనీ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీలో ప్రధాన కార్యదర్శి గా బలరాం రెడ్డి, ఉపాధ్యక్షులు గా కర్నె స్వామి, కార్యదర్శి గా కనకరాజు నూతనంగా భాద్యతలు సీకరించిన సందర్బంగా ఉమ్మడి మండల శాఖ తరపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు దేవరింటి నర్సింహ రెడ్డి, మక్తల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మాజీ అధ్యక్షులు జెగిలి ఊసేనాప్, ఉట్కూరు అధ్యక్షులు చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు రమేష్,ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కరిమని తిమ్మప్ప,అయోధ్య కరసేవకులు నాగరాజ్ కుల్కర్ని, ఉపాధ్యక్షులు వడ్ల మరెప్ప, డీకే కిష్టప్ప,బీజేవైఎం నాయకులు సంజీవ్ రెడ్డి గౌడ,సుధాకర్ రెడ్డి గౌడ, మల్రెడ్డి గౌడ, యంకప్ప కార్యదర్శి యంకప్ప గౌడ, శంకరాయ్య శెట్టి, మరెప్ప,, నారాయణ బాట్,శంక్రప్ప,మాజీ సర్పంచ్ గుంతలు హన్మంత్రాయ, జెంసేర్ నర్సింగ్,ఉపసర్పంచ్ తిమ్మప్ప, బూత్ అధ్యక్షులు రాజు, పంతిగి చిన్న, గుండెల మహేష్ ఈశప్ప, మనివర్ధన్ శ్రీనందు తదితరులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్

## చిన్న రేవల్లిలో ముగిసిన దేవీ నవరాత్రుల ఉత్సవాలు



అమ్మవారి కలశం దక్కించుకున్న సింగిల్ విండో మాజీ చైర్మన్

**బాలానగర్ అక్టోబరు 4 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని చిన్నరేవల్లి గ్రామంలో గత 11 రోజులుగా దేవీ నవరాత్రి ఉత్స వాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం అమ్మవారి వస్త్రాలు, పూర్ణ కలశముల వేలంపాట నిర్వహించారు. పూర్ణ కలశాన్ని సింగిల్ విండో మాజీ చైర్మన్ బత్తుల వెంకటరామ గౌడ్ వేలంపాటలో పాల్గొని కలశాన్ని 51 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

**వెల్దండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రోత్స వాలను పురస్కరించుకొని శ్రీ పాండురంగ నాయక దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి ఉత్స వాలను తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో వివిద రూపాల్లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా దుర్గామాతను ప్రత్యేక వాహనంలో ఉంచి పురవీధుల గుండా ఊరేగించి మేళతాళాలు, కోలాటాల భజన కార్యక్రమాల ద్వారా కొండతత్వ చెరువు వద్దకు తరలించి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో రిటైర్డు టీచర్ యెన్నం కృష్ణారెడ్డి, గ్రామస్తులు సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి, దశరథం, అరుణమ్మ, మహిళా భక్తులు తదితరులు ఉన్నారు.



ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిరంజన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ చౌరస్తా నందు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల నాయకుడు మాట్లాడుతూ వ్యవసాయంలో తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దిన ఘనత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిది అని, ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్న ప్రజా సేవకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థలకు సిద్ధం అవ్వండి


### ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలి

### గెలిచే వ్యక్తిని బలపరచండి : అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

**అలంపూర్ అక్టోబర్ 4, ప్రభాతవార్త :** స్థానిక సంస్థలలో గెలిచే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుండి నిలబెట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. పట్టణంలోని, బిఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అలంపూర్ నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరుగుతున్నాయని ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ తరపున నిలబడిన ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని అన్నారు. ఏవైనా మనస్పర్థలు ఉంటే అవి పక్కన పెట్టి అందరూ సమన్యాయంగా గెలిచే వ్యక్తిని స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకోవాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండదండలుగా ఉంటుందని ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ఆయా గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నుంచి నిలబడిన అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థి తన గ్రామంలో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యత నేను తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. ప్రధానంగా రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్తు, తుమ్మిళ్ల లిఫ్ట్ కింద పెండింగ్ లో ఉన్న మల్లమ్మ కుంట రిజర్వాయర్ రైతులకు ఒక వరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులకు భూ సమస్యలు లేకుండా ప్రతి గ్రామానికి అధికారులను పంపించి భూ సమస్యలను పరిష్కరించే విధంగా భూ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన కాంగ్రెస్ పార్టీ చేసిన పనులను గ్రామాలలో ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తెలిపారు. రాబోయే ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా అందరూ కూడా సమిష్టిగా కృషిచేసి విజయ డంక మోగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల అధ్యక్షుడు రాము,తెలంగాణ రాష్ట్ర టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఇస్మాయిల్,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దొడ్డప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,అలంపూర్ మాజీ ఎంపీపీ జడ్పిటిసిలు మద్దిలేటి, మరియు కాంగ్రెస్‌నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



పాల్గొన్న కార్యకర్తలు



## పల్లెల్లో ఊపందుకున్న ఎన్నికల సందడి

- షెడ్యూల్ విడుదలతో ఆశవాహుల హడావిడి
- టికెట్ల కోసం ముమ్మర యత్నాలు
- ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావాహులు

**ఉప్పునుంతల, అక్టోబరు 4 ప్రభాతవార్త :** పంచాయతీ షెడ్యూలు ప్రకటనతో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. గ్రామాలలో ఆశా వాహులు నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గ్రామాల్లో తమ సామాజిక వర్గం బలం ఎక్కువగా ఉందని బలం ఎక్కువ ఉందని తనకే మద్దతు పలకాలని ఆశా వాహులు ప్రధాన పార్టీల నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ పథకాలే తమను గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ నేతలుధీమా వ్యక్తం చేస్తున్నారు.మరోపక్క తమకు అన్ని అవకాశాలనుప్రాదేశిక ఎన్నికల్లో తమప్రాబల్యం కొనసాగించేందుకు అన్ని శక్తులను ఉపయోగిస్తున్నారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన బి.ఆర్.ఎస్ స్థానిక ఎన్నికలను కీలకంగా భావిస్తుంది. ఎన్నికల్లో పట్టు సాధిస్తేనే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ గెలుపు సులభం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందుకోసం గెలుపు అవకాశాలున్న వారికి బరిలో నిలబెట్టాలని యోచిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను ఆకర్షించుకోవాలని ప్రయత్నాలు సాగిస్తున్నారు. అంతేకాకుండా అధికార పార్టీ కాంగ్రెస్ లో వర్గాలున్న చోట తమ బలం పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే తమకు శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ బరిలోకి దిగనున్న ఆశావాహులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ దఫా బిజెపి కూడా మండలంలో తమ అభ్యర్థులను బరిలోకి నిలబెట్టి యోజనలో ఉండడంతో త్రిముఖ పోటీ ఖాయమని పిస్తుంది.మొత్తం మీద గతంలోమేము చేసిన సేవలనుగుర్తించి టికెట్లు తమకే దక్కుతా యని ఆశావాహులు ఎవరికి వారు ధీమా ఉన్నారు.మొత్తం మీద గ్రామాలలో ఎన్నికల వాతావరణం నెలకొంది.ప్రజలు,ఓటర్లు అభ్యర్థులు ఎవరెవరు నిలబడుతున్నారని గ్రామాలలో చర్చించుకుంటున్నారు.

## విపత్తు కోసం పరిస్థితులపై మాక్ వ్యాయామాలు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల టౌన్ అక్టోబర్4, ప్రభాతవార్త:** జిల్లాలో వివిధ విపత్తు పరిస్థితులపై మాక్ వ్యాయామాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం, టేబుల్ టాప్ వ్యాయామం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాక్ వ్యాయామాలు జిల్లా అధికారులు, సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక శాఖ, సివిల్ పోలీస్, హోం గార్డ్స్, ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో నిర్వహించబడతాయన్నారు. ఈ నెల 9వ తేదీన అలంపూర్ నది దగ్గర ఉదయం 10:00 నుండి 01:00 ప్రధాన మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వానికి నివేదిక పంపుటకు ఆదేశాలుఅందాయనీ అన్నారు.సంబంధిత శాఖలు, అధికారులు ఈ కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ దామోదర్ సింగ్,ఎస్‌డిఆర్ఎఫ్ కమాండెంట్ పాణి, అసిస్టెంట్ కమాండెంట్, పదవ బెటాలియన్ , ట్రాఫిక్ ఎస్ఐ బాల చందర్ అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

### కండువకప్పి ఆహ్వానించిన బాసు హనుమంతు



గులాబీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన హనుమంతు నాయుడు

**గద్వాల టౌన్ అక్టోబర్ 4,ప్రభాతవార్త:** నియోజక వర్గం లోని ధరూర్ మండలానికి చెందిన కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్‌యస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బిఆర్ యస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు పార్టీ లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం ధరూర్ మండలం ఎములో నిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వెంకటేష్, కురుమన్న, దుబన్న, ఆంజనేయులు,రంగన్న, నాగబై ఆంజనేయులు, మహేష్, కొత్తమల్లి వెంకటేష్, విష్ణు, దాసరి శ్రీను,లక్ష్మన్న,బాలు బాలరెడ్డి,దండు లక్ష్మణ తదితరులు బిఆర్ఎస్‌లోకి చేరారు.ఈ కార్యక్రమంలో అమరావాయి కృష్ణారెడ్డి,రాజారెడ్డి,జనార్ధన్ రెడ్డి,బీచుపల్లి,మోనేష్, వెంకటేష్ నాయుడు, శివ, మద్దిలేటి,శ్రీరాములు, పూడూరు అంజి, చిన్న యాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి




బాల్య వివాహాలను నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, అక్టోబరు4 ప్రభాతవార్త:** బాల్య వివాహల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని బాల్య వివాహల రహిత దేశంగా భారత్‌ను నిలపాలని విజన్ సంస్థ వారు తెలిపారు. బాల్యవివాహ నిర్మూలన అవగాహన కార్యక్రమం దామరగిద్ద మండల కేంద్రంలో చేపట్టారు.వివిధ గుడులు, మసీదులు,చర్చిలలో అవగాహన కార్యక్రమాలు చేపటిన్నట్లు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఏదైనా సమాచారం ఉంటే 1098కి లేదా విజన్ ఆర్గనైజేషన్ వారికి 100కి తెలియజేస్తామని, పూర్తిగా సహాయసహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ అధికారులు స్వప్న, శైలజ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరిక



లక్ష్మాపూర్‌లో బిజెపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**ఉప్పునుంతల, అక్టోబరు 4 ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మహిళలు శనివారం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్‌తో పాటు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వావిలాల రమేష్ స్థానికులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీని సన్మానించిన బికేఎస్ నాయకులు

**నారాయణపేట టౌన్, అక్టోబరు4 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాకు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ వినీత్ ను శనివారం జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి, జిల్లా సహా కార్యదర్శిలు మహిపాల్ రెడ్డి,మిస్కిన్ ప్రభు, మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేసిశాలువాతో సన్మానించారు. పలు అంశాల గురించి చర్చించారు.

## స్థానిక ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి

### గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలి : అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ




ఉప్పునుంతల మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని టీపీసీసీ ఉపాధ్య క్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. శని వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల గౌరవిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, రైతు రుణమాఫీ లాంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని గ్రామాలలో ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో పాటు మామిళ్ళపల్లిఆలయ కమిటీచైర్మన్ వేముల నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్‌రెడ్డి, కంసానిపల్లి మాజీ సర్పంచి, సీనియర్ న్యాయవాది కర్నేలక్ష్మీ నారాయణ,నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్‌రెడ్డి, పార్టీసీనియర్ నాయకులు దాసర్లపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, శ్రీఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, ఎస్సీ సెల్ మండల నాయకులు సిహెచ్ శ్రీనివాసులు, ఎస్టీ సెల్ మండల నాయకులు రాందాస్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు,అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ నిబంధనలకు లోబడి పని చేయాలి

### వనపర్తి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్



జడ్పిటిసి స్థానానికి దరఖాస్తు జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌కు అందజేస్తున్న మండల అధ్యక్షులు పరమేష్

**ఆత్మకూర్ అక్టోబరు 4, ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆత్మకూరు మండల స్థాయి ఎన్నికల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానికసంస్థల ఎన్నికలకు సంబంధించిఎంపీటీసీ మరియు జెడ్పిటిసి అభ్యర్థులకు పోటీ చేయదలచిన అభ్యర్థులు పార్టీ నియమావళి ప్రకారం దరఖాస్తులు చేసుకోవాలని సూచిం చడంతో ఆత్మకూర్ జడ్పిటిసి స్థానానికి 8 మంది అభ్యర్థులు బరిలో వందల ఉన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ కు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలోఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న విషయాన్ని పార్టీ కిందిస్థాయి కార్యకర్తలు నాయకులు ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ పని చేయాలనిపార్టీ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఆత్మకూర్ జెడ్పిటిసి స్థానానికి ఆత్మ కూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాత్రమే పోటీలో ఉంటున్నట్లుగాగతవారం పది రోజులుగా ప్రచారం కొనసాగినప్పటికీ శనివారంజరిగిన కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఒక్కసారిగా మండలానికి చెందిన ఎనిమిది మందిఅభ్యర్థులు జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయదలచుకున్నట్లుగా అధ్యక్షుల వారికి దరఖాస్తుల సమర్పించడంతో పలువురు విశేషంగా చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ అధ్యక్షత వహించగా ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి మచ్చేందర్ గౌడ్,గణేష్, అక్షరస్కూల్‌దామోదర్,అశోక్, ప్రతాప్‌రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శోభాయమానంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర





దుర్గామాత శోభాయాత్రలో మహిళల నృత్యాలు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ ఈశ్వర్‌మందిర్‌లో ప్రతిష్టించిన దుర్గామాత నిమజ్జన వేడుకలు డా.రాజకుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా ఉదయం దుర్గామాతకు డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో డా.మధు సూదన్‌రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామాత శోభయాత్ర గ్రామ పురవీధుల గుండా శోభయామానంగా కొనసాగింది. శనివారం చండీహోమం పూర్ణాహుతి మహా మంగళ హారతి తదితర పూజలు చేపట్టారు. నిమర్జనం ఊరేగింపులో మహిళలు చిన్నారులు నృత్యాలు చేస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. జాజాపూర్ భజన మండలి మహిళా సంఘాల సభ్యులు భక్తులు నిమర్జనం వేడుకలు తిలకించేందుకు భారీ ఎత్తున తరలివచ్చి తమ భక్తిని చాటారు.ఈ సందర్భంగా గురుస్వామి డా. రాజకుమార్ మాట్లా డుతూ దుర్గా మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారిని రోజుకో రూపంలో అలంకరించామని అన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజ లందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలోని యువకులు, మహిళలు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పోరాటాలు

### జిల్లా కార్యదర్శి విజయరాములు




మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి విజయరాములు

**ఆత్మకూర్ అక్టోబరు 4, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వనపర్తి జిల్లాలో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సహకరించాలని సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఎన్నికల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా వ్యాపితంగా ప్రతి గ్రామంలో సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అను నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని ప్రధానుగుణంగానే ప్రజలు కూడా సిపిఐ పార్టీని ఆశీర్వదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించేందుకు దోహదపడాలని ఆయన కోరారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేసినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న విషయాన్ని ఎండగాడుతో ప్రజల పక్షాన పోరాటాలునిర్వహిస్తున్న చరిత్ర సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు. అందులో భాగంగానే ఆత్మకూరు మండలంలో సైతం జడ్పిటిసితో పాటుగా ఎంపీటీసీ అభ్యర్థులకు సిపిఐ పార్టీ అభ్యర్థులను బరిలో నిలపనిందని ప్రజలు సహకారం అందించేందుకు తమ వంతు ఆర్థిక సహకారం కూడా చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి సిపిఐమండల కార్యదర్శి లక్ష్మీనారాయణశెట్టి అధ్యక్షత వహించగా సిపిఐ నాయకులు రాబర్ట్ మోష తదితరులతోపాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీకి ప్రజలందరూ అండగా ఉండాలి : సిపిఎం నాయకులు



**అమరచింత అక్టోబరు4,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను త్వరలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో ఆదరించాలని సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, బి వెంకటేష్, ఆర్ ఎన్ రమేష్, అజయ్, వారు కోరారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని జిఎస్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ అన్ని గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానానికి పోటీ చేస్తున్నామని వారు తెలిపారు.ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక వాగ్దా నాలు చేసినా అమలు పరచడంలో విఫలమరయ్యారని వారు అన్నారు. స్థానిక ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామా లు అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీకి ప్రజలందరూ అండగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాఘవేంద్ర, శ్రీను, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్ప స్వామిని దర్శించుకున్న డిఎస్‌పి



స్వామివారి దర్శించుకున్న డిఎస్పి దంపతులు

**మల్దకల్ అక్టోబర్4, ప్రభాతవార్త;** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల డిఎస్పి మొగులయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నందీకర్ ,పట్వారి అరవిందరావు తదితరులు పాల్గొన్నారు. దేవాలయం దర్శించుకున్న డీఈవో. శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన విజయలక్ష్మి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు స్వాగతం కలిపి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం అందజేశారు.

## ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణికి బ్రేక్

**గద్వాల టౌన్ అక్టోబర్ 4, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని తెలియజేశారు.

## మాదాసి కురుమలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వకూడదు

### జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు

**దామరగిద్ద, అక్టోబరు4 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మాదాసి కురుమలు కొందరు ఎమ్మార్వో ఆఫీసుల నుంచి ఎస్సీ సర్టిఫికెట్లు బ్రోకర్ల ద్వారా తీసుకోవడం జరిగింది. జీవో రాక ముందే మాదాసి కురుమలు ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు ఎంపీటీసీ స్థానాలు, జెడ్పిటిసి స్థానాలు, సర్పంచ్ స్థానాలు ఎస్సీ రిజర్వ్ అయిన స్థానంలో మాదాసి కురుమలు ఎలక్షన్‌లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇది గమనించి వాళ్లకు ఎన్నికల్లో పోటీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అనర్హులుగా ప్రకటించాలి. లేకపోతే ఎస్సీలకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఈ విషయంపై రాష్ట్రంలోని జిల్లాలలోని ఎస్సీలు పోరాడవలసినఅవసరం ఎంతైనాఉందని హనుమంతు అన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం

### 60 మండపాల్లో దుర్గామాత విగ్రహాల ప్రతిష్టాపన

**నారాయణపేట టౌన్, అక్టోబరు4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్న శివకుమార్, నగర ఉత్సవ కమిటీ అధ్యక్షులు భీమ్ చందర్ గౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 60 మండపాల్లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహాల ప్రతిష్టాపన జరిగిందని ఇందులో కేవలం నారాయణపేట జిల్లా కేంద్రంలోనే 18 చోట్ల అమ్మవారి ప్రతిష్టాపన జరిగిందన్నారు. శరన్నవరాత్రి ముగింపు సందర్భంగా శోభాయమానంగా సాంస్కృతి సంప్రదాయాలతో అమ్మవారిని గంగవడికి చేర్చడం జరిగిందని తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసినందుకు కృషిచేసిన ఆయా శాఖల అధికారులకు హిందూ బంధువులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మిర్చి వెంకటయ్య, మురళి భట్టడ్, వడ్ల శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కడుదాస్,కేతన్‌రఘు, చెన్నారెడ్డి, రవిగౌడ్, టక్‌చందు, రాజశేఖర్, బాస్, ఆకాష్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పెంపు మరిచిన ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు

**నారాయణపేట టౌన్, అక్టోబరు4 ప్రభాతవార్త:** ఎన్నికల వేళ ఇచ్చిన పింఛన్ల పెంపు హామీని అధికారం లోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మరిచిందని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. ఆరు గ్యారెంటీల్లో బాగంగా వృద్దులు, వితంతు పింఛన్లను 2వేల నుంచి 4వేలకు, వికలాంగుల పింఛను 4 వేల నుంచి 6 వేలకుపెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి వారి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి పెంచకుండా మోసం చేసిందని అన్నారు.ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వృద్దులు, వితంతులు, వికలాంగులు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కోరారు.

## భావి తరాల అవసరాలకు అనుగుణంగా కోర్టు భవన నిర్మాణం

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్



కోర్టు భవన నిర్మాణ ముఖచిత్రాన్ని మీడియాకు చూపిస్తున్న దృశ్యం

**వనపర్తి, అక్టోబరు4 ప్రభాతవార్త:** భావి తరాల అవసరాలకు అనుగుణంగా వనపర్తి కోర్టు నిర్మాణం జరుగుతుందని వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో అయన విలేకరుల సమావేశం నిర్వహించరు. వనపర్తి మెడికల్ కళాశాల సమీపంలో 20 ఎకరాల స్థలంలో నూతన కోర్టు నిర్మాణం కోసం ఆదివారం ఉదయం 11;25 గం.లకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ వర్చువల్‌గా భూమి పూజ చేస్తారని చెప్పారు. వనపర్తి జిల్లా పోర్ట్ పోలియో జడ్జి హై కోర్టు జస్టిస్ అనిల్ కుమార్ జుకంటి, జస్టిస్ మాధవి, జస్టిస్ నాగార్జున, జస్టిస్ సంబశివానాయుడు, ఉమ్మడి జిల్లా న్యాయమూర్తులు పాల్గొంటారని అయన తెలిపారు. కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కోర్టు భవన నమూనా చిత్రంను ప్రదర్శించారు.అన్ని హంగులతో భవన నిర్మాణం జరుగుతుందని చెప్పారు.కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటరమణ, శ్యామ్, భరత్‌కుమార్, కృష్ణవర్ధన్‌రెడ్డి, వేంకటాద్రి, రాజు గౌడ్, బాబా, నాసా నెల్లిరాజు, శ్రీనివాస్‌గౌడ్, వంశీ,ఖలీల్ పాషా,వేద వ్యాసు, భరణి, వెంకటేశ్వర్ రెడ్డి, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఆసక్తి గల అభ్యర్థుల పేర్ల సేకరణ

**ఊట్కూర్, అక్టోబరు4 ప్రభాతవార్త:** మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్ణాటకలోని ఇడ్లూరు శ్రీ శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయదలచిన అభ్యర్థుల పేర్లను సేకరించి పార్టీ అధిష్టానానికి పంపడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి తెలిపారు. సమావేశానికి మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ కె. గోవిందప్ప (రిటైర్డ్ టీచర్), మాజీ ఎంపీపీ ఎం.మణెమ్మ, ఎం.గోపాల్ రెడ్డి, ప్రస్తుత పిఎసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, ఊట్కూర్ పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం,మండలయూత్ అధ్యక్షులు కోరం మహేష్‌రెడ్డి, పులిమామిడి మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్, బసవరాజ్ గౌడ్, మల్లేపల్లి మాజీ సర్పంచ్ కథలప్ప, అమీన్పూర్ మాజీ ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి, కురువ వెంకటేష్, టప్ప యజ్ఞ దత్తు తదితరులు హాజరయ్యారు.స్థానికసంస్థల ఎన్నికల నేపథ్యంలో ఊట్కూర్ మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు సమావేశంలో చురుకుగా పాల్గొన్నారు.



మండల కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

## బోరంచ నల్లపోచమ్మను దర్శించుకున్న భక్తులు

**-అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన పూజలు**



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న భక్తులు

**మనూర్/న్యాల్‌కల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న శ్రీనల్లపోచమ్మ ఆలయాన్ని శనివారం న్యాల్‌కల్ మండల కేంద్రమైన న్యాల్‌కల్‌కు చెందిన గార్లపల్లి అశోక్‌కుమార్, సంగీత, అమన్‌కుమార్, రమ్యశ్రీ, హైదరాబాద్‌కు చెందిన బీరేదార్ శశికళ, ప్రియ, త్రిశలలు దర్శించుకున్నారు. ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధు స్వామి వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ మల్లయ్య, ఆలయసిబ్బంది శేఖర్, భక్తులు రాజశేఖర్‌రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

## సిడిసి చైర్మన్‌ను సన్మానించిన సెట్విన్ చైర్మన్



సిడిసి చైర్మన్ మోబిన్, డైరెక్టర్‌లను సన్మానిస్తున్న గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
జహీరాబాద్ గోదావరి ఆగ్రో ప్రయివేట్ లిమిటెడ్ షుగర్ కంపెనీ సిడిసి చైర్మన్‌గా మండల కేంద్రమైన మొగుడంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహ్మద్ అబ్దుల్‌ముబీన్, డైరెక్టర్లుగా మల్లారెడ్డి, చందర్‌నాయక్, వెంకటేష్‌గోయల్, రవీంద్రరెడ్డిలను నియమిస్తూ రాష్ట్ర షుగర్‌కేన్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసారు. సిడిసి చైర్మన్, డైరెక్టర్లుగా నియమితులైన వారు శనివారం పట్టణంలోని ఆదర్శ్‌నగర్‌లోని అతిథిగృహంలో రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డిలు ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుల్జాపూర్‌కు న్యాల్‌కల్ భక్తుల పాదయాత్ర



తుల్జాపూర్‌కు పాదయాత్రగా పయనమవుతున్న న్యాల్‌కల్ భక్తులు

**న్యాల్‌కల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
మహారాష్ట్రలోని తుల్జాపూర్‌లో కొలువున్న శ్రీతుల్జాభవానీమాతను దర్శించుకునేందుకు మండల కేంద్రమైన న్యాల్‌కల్ నుంచి వందమందికి పైగా భక్తులు పాదయాత్రగా పయనమయ్యారు. దసరాపర్వదినం వరకు భక్తులకు దర్శనమిచ్చిన తుల్జాభవానీమాత దసరా మరుసటిరోజు నుంచి నిద్రకు ఉపక్రమిస్తుంది. దసరా తరువాత వచ్చే పౌర్ణమి రోజును అమ్మవారు మేల్కొని తిరిగి భక్తులకు దర్శనం ఇస్తూ ఉంటుంది. ఆయా గ్రామాల నుంచి భక్తులు పౌర్ణమి వరకు తుల్జాభవానీమాత ఆలయానికి పాదయాత్రగా చేరుకుని పౌర్ణమి రోజు జరిగే ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారు.

## ఉత్తమ మహిళా యాంకర్‌కు సన్మానం



చంద్రిక యుగంధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
గుమ్మడిదలమున్సిపాలిటీ కేంద్రానికి చెందిన చంద్రికయుగంధర్ ప్రముఖ టివి ఛానల్‌లో న్యూస్ రీడర్ (యాంకర్)గా విశిష్టమైన సేవలు అందించి, హైదరాబాద్‌లోని త్యాగరాయ జ్ఞానసభలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కినేని విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈసందర్భంగా గుమ్మడిదల మండలం మున్సిపాలిటీకి చెందిన మైత్రి ఫౌండేషన్ వారు ఆమెను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ శాలువా కప్పి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకొని గుమ్మడిదల పేరు మరింత ప్రతిష్ఠ పెంచాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నవీన్‌సాగర్, మణికంఠ, ఉదయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి టికెట్ కేటాయించండి

**-మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ వినతిచేసిన ఇమ్మయ్య**

**చౌటకూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
చౌటకూరుమండల జడ్పిటిసిస్థానం ఎస్సి మహిళకు రిజర్వు అయినందున బిఆర్ఎస్‌పార్టీకి సేవచేస్తూ వస్తున్న తన సతీమణి కాశపాగ దీనకుమారికి జడ్పిటిసి టికెట్ కోసం జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కు సన్నిహితంగా ఉండే ఇమ్మయ్య ఈమారు జడ్పిటిసి టికెట్‌ను కేటాయిస్తే సునాయాసంగా జడ్పిటిసి పదవిని బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని వివరిస్తున్నట్లు తెలుస్తోంది. కుల సంఘాల నాయకులు తన సతీమణికి మద్దతు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని, మండలపార్టీ నాయకులు, కార్యకర్తలుసైతం తమ కుటుంబానికి సై అంటున్నారని, అందుకు జడ్పిటిసి టికెట్ కేటాయించేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ దృష్టికి తీసుకుపోయినట్లు ప్రచారం సాగుతోంది.

## దరఖాస్తుల ఆహ్వానం

**చిన్నకోడూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఇబ్రహీంనగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న టిజిటి హిందీ భాషోపాధ్యాయ పోస్టు భర్తీ చేయడానికి అర్హుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.సతీష్‌కుమార్ తెలిపారు. టెట్ అర్హతతో హిందీ పండిట్ అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న హిందీ భాషోపాధ్యాయులు తమ బయోడేటాతో ఈనెల 7న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌ను సంప్రతించాలన్నారు. పూర్తి వివరాలకు 8096260062 నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

# గుమ్మడిదల మండలం బిఆర్ఎస్ కైవసం

**-గెలుపు గుర్రాలకే టికెట్లు**
**-గుమ్మడిదల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి**
**-రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి

**గుమ్మడిదల, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలంలోని ప్రతి గ్రామానికి వచ్చిన రిజర్వేషన్లకు అనుగుణంగా పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే తమ లక్ష్యమని బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీబలం మరింతగా పెరగాలని, ప్రతి కార్యకర్త గెలుపు లక్ష్యంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ప్రకారం ఎంపికైన అభ్యర్థి గెలుపు సాధించేందుకు సమష్టిగా కృషి చేస్తామని, గ్రామ స్థాయి నుండి పార్టీ శక్తిని మరింత బలపరుస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ విధివిధానాలకు కట్టుబడిన అభ్యర్థిని ఎంపిక చేస్తే గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తల అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలో మాజీ మంత్రి, కెటిఆర్, హరీష్‌రావు, సూచన మేరకు అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు. ఆశావహులు ఎవరు కూడా నిరుత్సాహ పడకుండా కలిసికట్టుగా అభ్యర్థిగెలుపుకు పనిచేయాలని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## ఎంపిటిసి అభ్యర్థుల ఎంపికకు అడహాక్ కమిటీ సమావేశం



సమావేశంలో పాల్గొన్న మండల హడ్‌హాక్ కమిటీ బాధ్యులు

**జహీరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే ఎంపిటిసి అభ్యర్థుల ఎంపికకు శనివారం కాంగ్రెస్ మండల అడహాక్ కమిటీ మండల పరిధిలోని శేఖాపూర్‌లో సమావేశం అయింది. శేఖాపూర్ ఎంపిటిసి స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న ముగ్గురు అభ్యర్థుల పేర్లను సేకరించి పార్టీ అధిష్ఠానం దృష్టికి పంపనున్నట్లు మండల అడహాక్ కమిటీ అధ్యక్షులు హుగ్గెల్లి ఎంజి రాములుయాదవ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమంలో మండల అడహాక్ కమిటీ సభ్యులు, మాజీ జడ్పిటిసి సభ్యులు నాగిశెట్టిరాథోడ్, మాజీ సొసైటీచైర్మన్ వెంకట్‌రెడ్డి, శేఖపూర్ జనార్ధన్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎండి ఏస్మొద్దీన్, రవి చైహన్, హోతి(బి) వంశీ, శేఖాపూర్‌గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెస్మొద్దిన్, మాజీ ఎంపిటిసి సభ్యులు నారాయణగౌడ్, షాబుద్దీన్, గైబు, ఆరిఫుద్దీన్, షేక్ అలి, జమీరద్దీన్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ నేతలతో మాజీ మంత్రి సమావేశం



స్థానికసంస్థల ఎన్నికలపై సమావేశం అయిన మాజీమంత్రి చంద్రశేఖర్

**న్యాల్‌కల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
రానున్న స్థానికసంస్థల ఎన్నికలపై శనివారం మండలకాంగ్రెస్ నాయకులతో మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ మండలపరిధిలోని ముంగి గ్రామశివారులోని ఎఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో (ఎంపిటిసి, జడ్పిటిసి) పోటీచేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నవారి పేర్లను పార్టీ జిల్లా అధిష్ఠానానికి పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, సొసైటీచైర్మన్ సిద్దలింగయ్యస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, మాజీ జడ్పిటిసిసభ్యులు బ్యాత చంద్రప్ప, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్‌గౌడ్, ఎస్సిసెల్ అధ్యక్షులు రాజేష్, నాయకులు రత్నం, మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తాలు ఆడితే పరేషాన్ తప్పదు

**-హెచ్చరించిన సిఐ వెంకట్‌రెడ్డి**

**సిర్గాపూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
దీపావళి పండగను అడ్డంపెట్టుకుని పేకాట (పత్తాలు) ఆడితే పరేషాన్ కాక తప్పదని సిఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మండలపరిధిలో ఎక్కడైనా గుట్టు చప్పుడు కాకుండా జూదం ఆడుతున్నట్లయితే, పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చినవారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సిఐ పేర్కొన్నారు. పేకాటతో ఒరిగేది శూన్యమని, సమయం, డబ్బులు వృథా కావడం తథ్యమని, కుటుంబాలు రోడ్డుపాలు కాకతప్పదన్నారు. జూదం ఆడి అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడితే, కుటుంబాల జీవన పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుందన్న నిజాన్ని జూదరులు గుర్తించి పేకాటకు దూరంగా ఉండాలన్నారు.

## జిల్లాలో మద్యం దుకాణాలకు మొదటి దరఖాస్తు స్వీకరణ



మద్యం దుకాణానానికి దరఖాస్తు స్వీకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**సిద్దిపేట రూరల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
జిల్లాలోని 93 మద్యం దుకాణాలలో ఎస్‌డిపి04 గెజిట్ సీరియల్ నెంబర్‌కు శనివారం మొదటి దరఖాస్తును స్వీకరించినట్లు సిద్దిపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. గతంలో లైసెన్స్‌దారుడైన ఎం.కరుణాకర్‌రెడ్డి జిల్లాలో మొదటి దరఖాస్తును అందజేసినట్లు తెలిపారు.

## రాబోవు కాలం బడుగులు, బహుజనులదే

**-రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యత అవసరం**
**-జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి**



కల్వకుంట్ల కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొట్టాల యాదగిరి

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
రాబోవు కాలమంతా బడుగులు, బహుజనులదే రాజ్యమని, అలాగే రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యత ఎంతో అవసరమని రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరిముదిరాజ్ పేర్కొన్నారు. జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకంపొందిన అనంతరం కల్వకుంట్ల కవితను కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిల్లో ఐక్యత లోపించిన కారణంగానే రాజ్యాధికారానికి దూరం అవుతుండగా, వారిని చైతన్యంచేస్తూ సంఘటిత పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానికసంస్థల ఎన్నికల్లో బిసిలు సత్తాచాటాలని, ఇందుకు జాగృతి సంపూర్ణసహకారం అందిస్తుందని తెలిపారు. కాగా తమకు న్యాయస్థానాలపై పూర్తి నమ్మకం ఉందని స్పష్టంచేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతిని పటిష్టం చేసి సత్తాచాటుతామని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలపక్షాన పోరాటంచేస్తున్న కవితకు అన్నివర్గాల నుండి సంపూర్ణమద్దతు వస్తుండగా, రాష్ట్రంలో జాగృతి, కాంగ్రెస్, బిజెపి మినహా ఇతరపార్టీలు అంతర్ధానం అవుతాయని వివరించారు.

## భారీ ధరపలికిన దుర్గమ్మ లడ్డూ

**చిన్నశంకరంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిన్నశంకరంపేట పట్టణంలో యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారిని ప్రతిష్ఠించారు. నవరాత్రులు విశేష పూజలందుకున్న దుర్గమ్మను శుక్రవారం నిమజ్జనంచేశారు. అమ్మవారి లడ్డూను వేలంపాట వేయగా ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ రూ. 1,21,000వేల రుపాయలకు దక్కించుకున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దేవేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని జంగరాయి గ్రామానికి చెందిన కంసమ్మ ఇటీవల మృతి చెందగా ఈవిషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, నాయకులు లక్ష్మారెడ్డి, కుమార్‌గౌడ్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాపూర్‌లో తాగునీటి ఎద్దడి

**-ఖాళీ బిందెలతో మహిళల నిరసన**



ఖాజాపూర్‌లో తాగునీటి బిందెలతో మహిళలు నిరసన వ్యక్తంచేస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఖాజాపూర్‌లో తాగునీటి ఎద్దడి ఏర్పడంతో ప్రజలు తాగునీటికోసం తహతహలాడుతున్నారు. శనివారం గ్రామ మహిళలు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అలక్ష్యం మూలంగానే గ్రామంలో నీటి ఎద్దడి నెలకొందని మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాగునీటి సమస్య తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి వినతిచేస్తే మహిళలు అని కూడా చూడకుండా దురుసుగా మాట్లాడుతున్నాడని, పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తూ ఖాళీ బిందెలతో ధర్నాకు దిగి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని మంచినీటి పథకం బోర్లు ఏ ఒక్కటీ పనిచేయడం లేదని, మిషన్ భగీరథ నీరు గ్రామానికి సరఫరా కావడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారులను గ్రామస్థులు ఘెరావ్ చేయడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ మహష్ సంఘటన స్థలానికి చేరుకుని నీటిసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పంచాయతీ కార్యదర్శితో ప్రజలకు హామి ఇచ్చి ప్రజలు ధర్నాను విరమించేలా చేశారు. గ్రామంలో సింగిల్ ఫేజ్ మోటార్లు బిగించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున నిరసనకు దిగుతామని గ్రామస్థులు హెచ్చరించారు.

## యువత చెడు అలవాట్లకు బానిస కావొద్దు



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువత ముందంజలో ఉండి అమ్మవారి పూజాకార్యక్రమాలు ఆధ్యాత్మికకార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలుగ్రామాలలో శనివారం ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు బానిసకావొద్దన్నారు. అనంతరం రాజేశ్వర్‌రెడ్డిని మండపాల నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయాలి

**-సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య**




మాట్లాడుతున్న సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్‌ను శాస్త్రబద్ధంగా సర్వే చేయాలని, 2013 భూసేకరణచట్టం అమలుచేయాలని ఈనెల 6న హెచ్ఎండిఎ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదంచేయాలని సిపిఐఎం పార్టీ సిద్దిపేటజిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల నుండి 20 గ్రామాల పరిధిలో ట్రిపుల్ ఆర్ రోడ్డు వెళ్తుందని, దీనిని సమగ్రంగా అలైన్మెంట్ చేయాలని డిమాండ్‌చేశారు. పెద్దలభూముల జోలికిపోకుండా పేదరైతులను రోడ్డు మీద పడేసేవిధంగా రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు రైతులకు భూములు పోతున్నాయని నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, కానీ నష్టపరిహారం విషయంలో స్పష్టత ఇవ్వడంలేదని అన్నారు. రైతులందరికీ భూమికి బదులు భూమి ఇవ్వాలని, 2013 భూసేకరణచట్టం ప్రకారం గ్రామాల్లో సభలు నిర్వహించి 80శాతం మంది ఆమోదం చేస్తేనే భూసేకరణ నిర్వహించాలని, కానీ ఇక్కడ గ్రామసభలు నిర్వహించకుండా రైతులను మోసంచేయడం జరుగుతుందన్నారు. సిపిఎంపార్టీ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు భూములు కోల్పోతున్న రైతులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎంపార్టీ నాయకులు బండ్ల స్వామి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు గ్రామప్రజలపై ఉండాలి

**-బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రామచంద్రం**

**రాయపోల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని బిజెపి సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం అన్నారు. శనివారం రాయపోల్ మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామంలో యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీదేవీశరన్నవరాత్రుల ఉత్సవాలకు తనవంతు సహాయంగా గజ్వేల్ రామచంద్రం రూ.10111 అందజేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, లోకమాత అయినటువంటి శ్రీదుర్గామాత ఆశీస్సులు గ్రామప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యలతో జీవించాలని అన్నారు.

## ఉజ్జలంపాడు.. ఉద్యోగాల గూడు..

**-ఆరు ఉద్యోగాలు అతడికే**
**-ప్రస్తుతం గ్రూప్ 2లో సబ్‌రిజిస్ట్రార్‌గా ఎంపిక**



మనోహర్‌రావును సన్మానిస్తున్న శ్రేయోభిలాషులు

**నారాయణఖేడ్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
ఈరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే కత్తిమీద సాము లాంటిదే. పోటీ ప్రపంచంలో తట్టుకోవడం చాలా కష్టంగా మారింది. మారుమూలప్రాంతమైన నారాయణఖేడ్ నియోజకవర్గం ఉజ్జలంపాడుకు చెందిన మనోహర్ ఏకంగా ఆరు ఉద్యోగాల్లో రాష్ట్రర్యాంకులు సాధించడం ఈప్రాంతానికి గర్వకారణం అని చాలామంది మేధావులు కొనియాడారు. మారుమూల ప్రాంతంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి ఏ కోచింగ్ లేకుండా ఏకంగా 6 రాష్ట్రర్యాంకుల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో పలువురు ఆనందం వ్యక్తంచేశారు.

## గజ్వేల్‌లో ఆర్ఎస్ఎస్ పథసంచాలన్



గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు

**గజ్వేల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
గజ్వేల్‌పట్టణంలో శనివారం రాష్ట్రీయస్వయంసేవక్‌సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వయం సేవకులు నగర వీధులలో కవాతు నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక ఐఓసికార్యాలయం వెనుకగల మైదానంలో సమారోహ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్థోపెడిక్ డాక్టర్ మంద సాయినాథ్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ ఉప్పలంచ మల్లికార్జున్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి వందసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వయంసేవకులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోకి ఆర్ఎస్ఎస్ వెళ్ళాలని ప్రతి ఒక్కరూ ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలని, చిన్నవయసు నుండే చిన్నారులకు దేశభక్తి పెంచే విధంగా తల్లిదండ్రులు కృషిచేయాలని అన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలని ప్రతి ఒక్కరు దేశభక్తిని, దైవభక్తిని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సామాజిక సమస్తవిధిగా ప్రాంత అధ్యక్షులు డాక్టర్ నరేష్‌బాబు, స్వయంసేవకులు, మహిళలు, వివిధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.